www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
16 జూన్ 2023
సంపుటి:1 సంచిక: 236

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## ఆగస్ట్ ఒకటి నుంచి గురుకుల నియామక పరీక్షలు

గురుకులాల్లో ఖాళీ పోస్టుల భర్తీకి సంబంధించి ఆగస్టు ఒకటి నుంచి 23 వరకు రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు గురువారం ప్రకటించింది. అభ్యర్థులకు పోస్టులవారీగా కంప్యూటర్ అధారిత పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో కలిపి మొత్తంగా తొమ్మిది కేటగిరీల్లో తొలి విడతలో 9,210 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆ బాధ్యతను రిక్రూట్‌మెంట్ బోర్డుకు అప్పగించింది. అందులో భాగంగా పీజీటీ 1276, టీజీటీ 4020, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్ 2876, టీజీటీ స్కూల్ లైబ్రేరియన్ 434, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ 275, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ 226, మ్యూజిక్ టీచర్ 124 పోస్టుల భర్తీకి ట్రిబ్ తొలుత చర్యలు చేపట్టింది. గత నెల 27 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగగా, అన్ని పోస్టులకు కలిపి 2,63,045 దరఖాస్తులు వచ్చినట్లు ట్రిబ్ వెల్లడించింది. పోస్టుల వారీగా పరీక్షల షెడ్యూల్ రెండు రోజుల్లో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని ఒక ప్రకటనలో తెలిపింది.



## పాలకుర్తిలో యువకుల చూపు
# కాంగ్రెస్ వైపు?

### ఝాన్సీ రెడ్డి కి స్వాగతం పలకడానికి అధిక సంఖ్యలో తరలివెళ్ళిన యువగళం

**భారీ కాన్వాయ్ లతో ,వేయిలాది మంది కార్యకర్తల తో బారి ర్యాలీ**

**స్వచ్ఛందంగా తరలిన జన సముహం**

**బోనాలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన మహిళలు**

**శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్న ఝాన్సీ రెడ్డి**

**ఓడిన -గెలిచిన నిత్య ప్రజల మధ్యలే ఉంటా: ఝాన్సీ రెడ్డి**

**విశాలభారతి/ వరంగల్ బ్యూరో:**

ప్రజల హృదయాలను గెలిచిన హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాకకు వేలాది మంది యువకుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో గురువారం జనగామ నుండి భారీ కాన్వాయ్ తో పాలకుర్తి లో అడుగు పెట్టిన ఝాన్సీ రెడ్డి కి మహిళలు కోలటాలతో , బతుకమ్మ బోనాలతో స్వాగతం పలికారు.అనంతరం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మిగతా 2లో..





## గెలవాల్సింది లీడర్లు కాదు

# జనం

### మహారాష్ట్రలో తాగునీరు ఎందుకు లేదు

### కాంగ్రెస్, బీజేపీ ఈ దేశానికి చేసిందేంటి?

### తెలంగాణ మోడల్ దేశం మొత్తం కావాలి

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

### నాగ్ పూర్‌లో పార్టీ ఆఫీసు ప్రారంభించిన గులాబీ బాస్

**విశాలభారతి, హైదరాబాద్:**

ఏ దేశమైనా అభివృద్ధి చెందడానికి రెండు లేదా మూడు దశాబ్దాలు పడుతుందని, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినా మన దేశం ఎన్నో ప్రాథమిక విషయాల్లో ఎందుకు వెనకబడి ఉందని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మహారాష్ట్రలోని నాగ్ పూర్‌లో పర్యటించారు. గురువారం ఆయన బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును ప్రారంభించారు. ఆ తర్వాత ఓ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సభలో మిగతా 2లో..

“

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలి

మీ డిప్యూటీ సీఎం ఫడణవీస్. ఆయన నా ఫ్రెండ్. గతంలో నాందేడ్ సమావేశానికి వచ్చినప్పుడు కేసీఆర్ భాయ్.. మా రాష్ట్రంలో నీకేం పని. మీ తెలంగాణను చూసుకో అన్నారు. నేను దేశ పౌరుడ్ని, దేశంలో ఎక్కడికైనా వెళ్తానని చెప్పాను. మన దేశంలో ఎంతో మంది రైతులు, సాగుభూమి, నీరు ఉంది. అందుకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాల్సిన అవసరం ఉంది. మన ఆహారం ప్రపంచానికి ఎగుమతి కావాలి. దీనిపై కొంత మంది కథలు చెప్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీసుకురండి.. నేను చేసి చూపిస్తా. ఎవరు ఆపుతారో చూస్తా. మన ఆహార ధాన్యాలు ప్రతి రాష్ట్రానికి, ప్రపంచానికి చేరాల్సిన అవసరం ఉంది. ఈ విధానం అమలైతే ఎన్నో ఉద్యోగాలు కూడా వస్తాయి.

**- సీఎం కేసీఆర్**



## ఇండియాలో ఫేస్ బుక్ ను మూసేస్తాం

**- కర్ణాటక హైకోర్టు సంచలన వ్యాఖ్యలు**

**విశాలభారతి, హైదరాబాద్:**

సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్‌కు కర్ణాటక హైకోర్టు వార్నింగ్ ఇచ్చింది. ఫేస్ బుక్ ను మూసివేస్తామని హైకోర్టు వార్నింగ్ ఇచ్చింది. మంగళూరు సమీపంలోని బికర్నకట్టెకు చెందిన కవిత దాఖలు చేసిన పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఈ వార్నింగ్ ఇచ్చింది. కవిత భర్త సౌదీ అరేబియాలో ఉంటున్నాడు.కాగా అతడి పేరు మీద ఎవరో నకిలీ ఐడీ క్రియేట్ చేసి.. సౌదీ అరేబియా దేశానికి వ్యతిరేకంగా పోస్టు పెట్టారు. కాగా అక్కడి ప్రభుత్వం మాత్రం కవిత భర్తను శిక్షించింది. అయితే కవిత ఇక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భారతీయ పౌరుడి కేసు దర్యాప్తులో రాష్ట్ర పోలీసులకు సహకరించడం లేదని ఆరోపించిన నేపథ్యంలో భారత దేశంలోని ఫేస్ బుక్ కార్యకలాపాలను మూసివేయడానికి ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. దక్షిణ కన్నడ జిల్లా మంగళూరు సమీపంలోని బికర్నకట్టె నివాసి కవిత సమర్పించిన పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా ఫేస్ బుక్ కు వార్నింగ్ ఇచ్చింది. 2019లో పౌరసత్వ సవరణ మిగతా 2లో..






## చిన్న సిటీలకు ఐటీ

### స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

- **మంత్రి కేటీఆర్**
- **సిద్దిపేటలో ఐటీ టవర్ ప్రారంభం**

**విశాలభారతి, హైదరాబాద్:**

ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీని విస్తరించి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం.. అనేక జిల్లా కేంద్రాల్లో సకల వసతులతో ఐటీ టవర్లను నిర్మించి కంపెనీలను ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సిద్దిపేట పట్టణ శివారులోని నాగులబండ వద్ద రాజీవ్ రహదారిని ఆనుకొని నిర్మించిన ఐటీ టవర్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు.. ఐటీ మినిస్టర్ కేటీఆర్‌తో కలిసి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ మిగతా 2లో..

## భగ్గుమంటున్న బొగ్గుగనులు..!

### సింగరేణి హామీలను మరిచిపోయిన కేసీఆర్



**కల్వకుంట్ల జమానాలో పెరిగిన ఓపెన్ కాస్టులు**

**కాంట్రాక్ట్ కార్మికుల సంగతే మరిచిపోయిన సర్కార్**

**9 ఏండ్లలో సగానికి తగ్గిన పర్మినెంట్ ఉద్యోగులు**

**కాంట్రాక్ట్ కార్మికుల జీతాల చెల్లింపుల్లో తీవ్ర అన్యాయం**

**సీమాంధ్ర కాంట్రాక్టర్లతో జత కట్టిన గులాబీ నేతలు**

**వేలాది ఎకరాల భూములను కోల్పోయి వీధిన పడ్డ రైతులు**

**విశాలభారతి స్టేట్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రం వస్తే సింగరేణిలో ఓపెన్ కాస్టులను తగ్గిస్తామని, భూగర్భ గనులను పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గతంలో హామీలు గుమ్మరించారు. అదే విధంగా సింగరేణిని రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమగా నడిపిస్తామని గప్పాలు కొట్టారు. పర్మినెంట్ కార్మికుల సంఖ్యను పెంచుతామని, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్యతో సమానంగా వేతనాలు చెల్లిస్తామని ఇలా చాలా హామీలు ఇచ్చారు అప్పట్లో కేసీఆర్.

**కార్మికుల పొట్ట కొట్టిన కేసీఆర్**

కానీ, అధికారం చేపట్టి తొమ్మిదేళ్ళు గడిచినా ఈ హామీల అమలు ఊసు మరిచిపోయింది కేసీఆర్ సర్కార్. 2014 ముందు సింగరేణిలో పదవీ విరమణ చేసిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇచ్చేవారు. ఇప్పుడు వారసత్వ ఉద్యోగాలను అధికార గులాబీ పార్టీ అటకెక్కించింది. 2014 ముందు చనిపోయిన కార్మికుల వారసులకు, వాలంటరీ మిగతా 2లో..

## జైలు నుంచి విముక్తి కల్పించండి

- **సీజేఐకి లేఖ రాసిన కోడికత్తి కేసు నిందితుడు శ్రీనివాసరావు**

**విశాలభారతి, హైదరాబాద్:**

తనకు జైలు నుంచి విముక్తి కలిగించాలని కోడికత్తి కేసు నిందితుడు శ్రీనివాసరావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. 1,610 రోజులుగా బెయిల్ రాకుండా తాను జైలులోనే ఉంటున్నట్టు లేఖలో ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంకా ఎంతకాలం జైల్లో ఉండాలో తెలియడం లేదని, విముక్తి కలిగించాలని సీజేఐని కోరాడు. పలుసార్లు కింది కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశానని, కొట్టేశారని తెలిపాడు. విచారణ త్వరగా మిగతా 2లో..







# గెలవాల్సింది లీడర్లు కాదు జనం

(మొదటి పేజీ తరువాయి)

**పాల్గొని ప్రసంగించారు.**

**ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం అయిపోయింది**

లక్ష్యం లేని దేశం ఎక్కడకు వెళ్తోందని కేసీఆర్ ప్రశ్నించారు. జనాభా విషయంలో మనం చైనాను కూడా దాటేశామని, దేశంలో ఎలాగైనా ఎన్నికల్లో గెలవడం లక్ష్యంగా మారిందని అన్నారు. ఈ ఎన్నికల రాజకీయతంత్రంలో దేశం చిక్కుకుపోయిందని, అందులో గెలవడమే ముఖ్యం అయిపోయిందని అన్నారు. ప్రతి ఎన్నికలోనూ నేతలు కాదు.. జనాలు గెలవాలని పిలుపు ఇచ్చారు.

"మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో 8 రోజులకు ఒకసారి తాగునీరు వస్తుంది. సోలాపూర్‌లో 11 రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని అంటున్నారు. మనకి దగ్గర్లోనే క్రిష్ణా, గోదావరి సహా ఎన్నో నదులు పారుతున్నాయి. ఢిల్లీ నగరం కూడా గంగా, యమున నదుల మధ్యలో డెల్టాలో ఉంది. అయినా ఢిల్లీలో నీళ్ల సమస్య ఉంది. ఇందుకు కారణం ఏమై ఉంటుంది. ఎన్నికల్లో గెలవడమే పార్టీల లక్ష్యం అయిపోయింది. కర్ణాటకలో ప్రభుత్వం మారింది. ఏమైనా మార్పు జరుగుతూ ఉందా? ఇక్కడ మహారాష్ట్రలో ప్రతి పార్టీ నుంచి ముఖ్యమంత్రులు అయ్యారు. ఎవరూ మార్పు ఎందుకు తేవట్లేదు. బీఆర్ఎస్ కు ఒక మిషన్ ఉంది. భారత్ లో ఎందుకు తెలంగాణ తరహా మార్పులు జరగడం లేదు?

ఏ దేశంలో అయినా మార్పు జరగడానికి సమస్యలు తీరిపోవడానికి 2 లేదా 3 దశాబ్దాలు పడుతుంది. కానీ మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతుంది. ఎందుకు ఇంకా పరిస్థితి అంతే ఉంది? లక్ష్యం లేని సమాజం, దేశం ఎటు పోతాయి" అని కేసీఆర్ మాట్లాడారు.

**పుష్కలంగా బొగ్గు నిల్వలు**

"ప్రపంచంలో భారత్‌లోనే ఎక్కువ శాతం వ్యవసాయం యోగ్యమైన భూమి ఉంది. మనం తలుచుకుంటే దేశంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వొచ్చు. దేశంలో జల విధానం సమూలంగా మారితేనే మార్పు సాధ్యం అవుతుంది. విద్యుత్ విషయంలోనూ ఎన్నో సమస్యలు ఉన్నాయి. దేశంలో బొగ్గుకు కొరత లేదు, అయినా విద్యుత్ సమస్య ఉంది. దేశంలోని బొగ్గుతో 150 ఏళ్లు విద్యుత్ ఇవ్వొచ్చని కోల్ ఇండియానే చెబుతూ ఉంది. ఇప్పుడు తెలంగాణలో మేం సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు లేవని చెప్పను గానీ, గణనీయంగా తగ్గించగలిగాం" అని కేసీఆర్ తెలిపారు.

## ప్రొఫెసర్ హరగోపాల్‌పై

# దేశ ద్రోహం కేసు

**ఆలస్యంగా వెలుగులోకి..**



**విశాలభారతి, హైదరాబాద్:** ప్రొఫెసర్ హరగోపాల్‌పై ఉపా చట్టం కింద దేశ ద్రోహం కేసు నమోదైంది. 2022 ఆగస్టు 19 తేదీన నమోదుకాగా ఆలస్యంగా వెలుగుచూసింది. కేసు నమోదైన పది నెలల తర్వాత సంచలన కేసు బయటపడటం.. అది కూడా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేళ వెలుగులోకి రావటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పీపుల్స్ డెమొక్రటిక్ మూమెంట్ అధ్యక్షుడు చంద్రమౌళిని 2 నెలల కింద పోలీసులు ఓ కేసులో అరెస్ట్ చేశారు. కాగా.. చంద్రమౌళి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే.. ఆ బెయిల్ పిటిషన్‌పై రంగారెడ్డి జిల్లా కోర్టు విచారణ చేపట్టగా.. చంద్రమౌళికి బెయిల్ ఇవ్వొద్దని.. అతనిపై మరిన్ని కేసులు కూడా ఉన్నట్లు పోలీసులు ధర్మాసనానికి చెప్పుకొచ్చారు. అయితే.. చంద్రమౌళి మీద ఉన్న అన్ని కేసుల వివరాలను అందించాలని కోర్టు ఆదేశించింది. దీంతో.. పోలీసులు ఎఫ్ఐఆర్‌ను ప్రస్తావించటంతో.. ఈ కేసు బయటపడింది. ఆ ఎఫ్ఐఆర్‌లో ఏముందంటే.. మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడైన పుల్లూరు ప్రసాదరావు ఆధ్వర్యంలో సర్కారు ఆస్తులను ధ్వంసం చేయడమే కాకుండా ఆయుధాల ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం, సర్కారును పడగొట్టటం, పార్టీకి నిధులు సమకూర్చుకోవడం, యువతను మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్ చేసుకోవడం వంటి పనులు చేసినట్లు రకరకాల అభియోగాలను పోలీసులు నమోదు చేశారు. అయితే.. ఈ ఎఫ్ఐఆర్‌లో చంద్రమౌళితో పాటు నిందితులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ పద్మజా షా, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్‌తో పాటు ముంబై హైకోర్టు జడ్జిగా పనిచేసిన సురేశ్.. తదితర ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అయితే.. ఇందులో విచిత్రమేమిటంటే.. పోలీసులు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సమయానికే జస్టిస్ సురేశ్ చనిపోయారు. ఇలా.. ఎఫ్ఐఆర్‌లో ఏకంగా 152 మంది ఉద్యమకారులు, మేధావులను నిందితులుగా చేర్చారు పోలీసులు.

## భగ్గుమంటున్న బొగ్గుగనులు..!

(మొదటి పేజీ తరువాయి)

రిటైర్మెంట్ కార్మికుల కుటుంబాలకు కూడా ఉద్యోగాలు ఇచ్చేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత విధి నిర్వహణలో చనిపోయిన వారి పిల్లలకు మాత్రమే ఉద్యోగాలు ఇస్తున్నారు. వయస్సు మీద పడి కొలువు చేయలేని వారి వారసులకు ఉన్న ఉద్యోగ హక్కును కూడా నేడు కేసీఆర్ సర్కార్ రద్దు చేసి వాళ్ల జీవితాల్లో నిప్పులు పోసింది.

సుప్రీం ఆదేశాలు భేఖాతర్గతంలో సింగరేణిలో కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ బానిస వ్యవస్థకు నిదర్శమన్న కేసీఆర్.. తన పాలన కాలంలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయకుండా వారి కుటుంబాలను రోడ్డున పడేశాడు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా కేసీఆర్ సర్కార్ అమలు చేయడం లేదు. లాభాలతో నడుస్తున్న సింగరేణిలో ఒక పర్మినెంటు కార్మికుడి స్థానంలో ముగ్గురు కాంట్రాక్టు కార్మికులను పెట్టుకుని వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారు. శ్రమ ఒక్కటే అయినా.. వేతనాల్లో ఇంత తేడా ఎందుకు?సింగరేణిలో కేటగిరి-1 కార్మికుల వేతనం రూ. 58 వేలవరకూ ఉంటే, ఇదే పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రూ 12వేలు చెల్లిస్తున్నారు. ఓపెన్ కాస్టు ఆపరేటర్ వేతనం రూ.68వేలవరకూ ఉంటే, అదే పనిచేస్తున్న కాంట్రాక్టు ఆపరేటర్‌కు రూ. 21వేలు చెల్లిస్తున్నారు. పైగా కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్, సెలవులు, అలవెన్సులు, వైద్యం లాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. తెలంగాణ ఇంక్రిమెంట్ కూడా వారికి ఇవ్వకుండా అన్యాయమే చేశారు అప్పట్లో. 2013 జనవరి నుంచి అమల్లోకి వచ్చిన జాతీయ బొగ్గు గనుల వేతన ఒప్పందాన్ని నేటికి ఇక్కడి సింగరేణి అమలు చేయకుండా అడ్డుకుంటున్నది ఎవరు అని తెలంగాణ మేధావులు ప్రశ్నిస్తున్నారు.50 శాతం పెరిగి ఓపెన్ కాస్ట్ గనులు


2014కు ముందు సింగరేణిలో 45 భూగర్భ గనులు, 11 ఓపెన్ కాస్టు గనులు ఉండే. ఆ సమయంలో 72 వేల మంది పర్మినెంటు కార్మికులు సేవలు అందించేవారు. వారికి తోడు 15 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేసేవారు. కేసీఆర్ పాలన చేపట్టిన గత 9 ఏండ్ల కాలంలో భూగర్భ గనులు 20కి తగ్గిపోయాయి. అదే సమయంలో ఓపెన్ కాస్టులు 20కి పెరిగాయి. పర్మినెంటు కార్మికులు 40 వేలకు తగ్గిపోగా.. కాంట్రాక్టు కార్మికుల సంఖ్యను 30 వేలకు పెంచారు. కేసీఆర్ జమానాలో భూగర్భ గనుల మూసివేత యథేచ్ఛగా కొనసాగుతున్నది. వాటి స్థానంలో ఓపెన్ కాస్టులను ఏర్పాటు చేస్తూ.. పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు.

**సీమాంధ్ర కాంట్రాక్టర్లతో జతకట్టిన సర్కార్**

తెలంగాణ రాకముందు సింగరేణిలో ప్రైవేటు కాంట్రాక్టర్లకు మట్టి తవ్వకాలు మాత్రమే అప్పగించేవారు. కానీ తెలంగాణ వచ్చాక బొగ్గు తవ్వకం, రవాణా, ఇతర పనులన్నీ ప్రైవేటు కాంట్రాక్టర్లు చేస్తున్నారు. సీమాంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణ ఊర్లను బొందల గడ్డలుగా చేశారని విమర్శించిన కేసీఆర్.. ఇప్పుడు కేసీఆర్ అనునాయులు సీమాంధ్ర కాంట్రాక్టర్లతో జతకట్టి వేల కోట్లను అధికారికంగా దోచుకుంటున్నారు.

భూములను కోల్పోయి వీధిన పడ్డ రైతులు

కేసీఆర్ కు అధికారం అప్పగించిన తెలంగాణ సమాజం ఇప్పుడు బాధపడుతున్నది. కేసీఆర్ ప్రభుత్వం ఓపెన్ కాస్టుల కారణంగా పేద రైతులు వేలాది ఎకరాల భూములను కోల్పోయి వీధిన పడ్డారు. వందలాది గ్రామాలు ఉనికిని కోల్పోయారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 49శాతం వాటాను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని 2014లో హామీ ఇచ్చిన కేసీఆర్ దాన్ని పూర్తిగా మరిచిపోయారు.




## ఇండియాలో ఫేస్ బుక్ మూసేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చట్టం నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ కు మద్దతుగా ఫేస్ బుక్ లో మెసేజ్ పెట్టాడని అయితే గుర్తు తెలియని వ్యక్తులు తన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఖాతా తెరిచి రాజుపై అభ్యంతరకర పోస్టులు పెట్టారని ఆమె చెప్పారు. విషయం తెలిసిన వెంటనే కుమార్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కవిత మంగళూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే సౌదీ పోలీసులు శైలేష్ కుమార్ ను అరెస్టు చేసి జైలులో పెట్టారు. దర్యాప్తు చేపట్టిన మంగళూరు పోలీసులు ఫేస్ బుక్ కు లేఖ రాసి... నకిలీ ఫేస్ బుక్ ఖాతా తెరిచినట్లు సమాచారం అందించారు. అయితే ఫేస్ బుక్ మాత్రం పోలీసుల లేఖ పై స్పందించలేదు. 2021లో విచారణలో జాప్యాన్ని ప్రశ్నిస్తూ పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. తన భర్తను జైలు నుంచి విడుదల చేయాలని కవిత కేంద్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశారు.ఆమె వేసిన పిటిషన్ను విచారణ చేపట్టిన కోర్టు... సమాచారంతో కూడిన పూర్తి నివేదికను ఒక వారంలోగా కోర్టు ముందు సమర్పించాలి" అని బెంచ్ ఫేస్ బుక్ ను ఆదేశించింది. తప్పుడు కేసులో భారతీయ పౌరుడిని అరెస్టు చేసిన కేసులో ఎలాంటి చర్యలు తీసుకున్నారనే దానిపై కేంద్ర ప్రభుత్వం సమాచారం ఇవ్వాలని పేర్కొంది.

## స్వదేశీ ఫుడ్స్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**మేడిపల్లి విశాల భారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో డెకత్లాన్ ఎదురుగా స్వదేశ్ ఫుడ్స్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖామంత్రి చామకూర మల్లారెడ్డి హాజరై మేయర్ జక్కా వెంకట్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించి నలుగురికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తున్నందుకు వారిని అభినందించారు. ఆహార ప్రియులకు రుచికరమైన నాణ్యమైన టిఫిన్స్ మిల్స్. చైనీస్ ఫాస్ట్ ఫుడ్ టి కాఫీ ను స్వదేశ్ ఫుడ్స్ రెస్టారెంట్ అందుబాటులోకి తెస్తున్నట్లు రెస్టారెంట్ యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి. బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి. కార్పొరేటర్ బచ్చే రాజు వీరమల్ల సత్య నారాయణ. నాయకులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.




## పాలకుర్తిలో యువకుల చూపు కాంగ్రెస్ వైపు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసతి గృహాల కొరకు తక్షణమే 20 లక్షల రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు.రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం తొర్రూర్ లో ఏర్పాటు చేసిన పాలకుర్తి నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వైద్యంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి పాలకుర్తి ప్రజలకు మరింత సేవా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 30సంవత్సరాలుగా అమెరికాలో ఉంటూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేసినట్లు ఆమె తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికే అమెరికా నుంచి వచ్చాననీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ లో చేరి పాలకుర్తి నియోజకవర్గం లో పార్టీ తరపున పోటీ చేయనున్న ఆమె గెలిచిన ..ఓడినా ప్రజల మధ్యలో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# చిన్న సిటీలకు ఐటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు. కలలోనైనా సిద్దిపేటకు ఐటీ హబ్ వస్తుందని అనుకున్నామా..? రాష్ట్రమే రాకపోతే సిద్దిపేట జిల్లా అయ్యేదా..? సిద్దిపేటకు సీఎం కేసీఆర్ బలమైన పునాది వేశారు. తెలంగాణకు ఆయువుపట్టు సిద్దిపేట గడ్డ. ఐటీ టవర్ ప్రారంభంతో సిద్దిపేటలో 1500 మందికి ఉపాధి వచ్చింది. సిద్దిపేటకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాం. ఐటీ టవర్ ప్రారంభం రోజునే సంస్థలు వచ్చి ఉద్యోగాలు ఇవ్వడం చాలా గొప్ప పరిణామం. ఐటీ హబ్‌కు మరిన్ని నిధులు మంజూరు చేసి విస్తరిస్తాం. సిద్దిపేటలో టీ హబ్ ఏర్పాటు చేస్తాం. 2014లో రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు కేవలం రూ. 56 వేల కోట్లు మాత్రమే. ఇవాళ రూ. 2.41 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులకు చేరుకున్నామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ మోడల్ అంటే సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతుల్య అభివృద్ధి అని కేటీఆర్ పేర్కొన్నారు. 3 శాతం గ్రామీణ జనాభా ఉన్న తెలంగాణ దేశంలో 30 శాతం అవార్డులు సాధిస్తున్నాయి. హరితహారం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని 7.7 శాతానికి పెంచాం. మిషన్ భగీరథకు పునాది పడిన గడ్డ సిద్దిపేట అని కేటీఆర్ తెలిపారు.

3 ఎకరాల సువిశాల స్థలంలో రూ.63 కోట్లతో జీప్లస్ 4 అంతస్థుల్లో ఐటీ టవర్‌ను నిర్మించారు. ఈ టవర్ నిర్మాణ పనులకు సీఎం కేసీఆర్ 2020 డిసెంబర్ 10న శంకుస్థాపన చేశారు. అదేరోజు వివిధ కంపెనీలతో ఒప్పందాలపై ఐటీ శాఖ కార్యదర్శి సంతకాలు చేశారు.సిద్దిపేట ఐటీ టవర్‌లో కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రముఖ ఐటీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చారు. ఓఎస్ఐ డిజిటల్ (244 ఉద్యోగాలు ), ఫిక్సిటీ టెక్నాలజీస్ (100), అమిడాయ్ ఎడ్యుటెక్ (80), జోలాన్ టెక్ (25), విజన్ ఇన్ఫోటెక్ (25), థోరాన్ టెక్నాలజీస్ (25), బీసీడీసీ క్లౌడ్ సెంటర్స్ (03), ర్యాంక్ ఐటీ సర్వీసెస్ (25), కామ్‌సీఎక్స్ ఐటీ (25), ఎంఎస్‌పీఆర్ (25) అమృత సిస్టమ్ (25) ఇన్నోసోల్ (25) ఉద్యోగాలు కల్పించాయి. తొలుత 718 మందిని కంపెనీలు ఎంపిక చేసుకొన్నాయి. ఐటీ టవర్ ప్రారంభించిన మరు నిమిషం నుంచే వీరంతా పనిచేసేలా వసతులు కల్పించారు. జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందినవారికి టాస్ ద్వారా శిక్షణ అందిస్తారు. సిద్దిపేట ఐటీ టవర్‌లో భాగస్వామ్యం అయ్యేందుకు వచ్చిన కంపెనీలకు రెండేండ్లపాటు ఉచితంగా నిర్వహణ, అద్దె, విద్యుత్తు, ఇంటర్నెట్ బిల్లులు భారం లేకుండా చూస్తామని మంత్రి హరీశ్‌రావు భరోసా ఇచ్చారు.






## కల్నల్ సంతోష్ బాబు త్యాగం చిర స్మరణీయం

**సూర్యాపేట - విశాలభారతి :** దివంగత కల్నల్ సంతోష్ బాబు త్యాగం చరిత్ర పుటల్లో చిరస్మరణీయంగా నిలిచి పోతుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. కల్నల్ సంతోష్ బాబు మూడో వర్ధంతిని పురస్కరించుకుని సూర్యాపేట పట్టణంలోనీ ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం త్యాగం చేసిన దివంగత సంతోష్ బాబు వర్తమానానికి స్ఫూర్తి దాయాకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జైలు నుంచి విముక్తి కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

ముగించేలా చర్యలు చేపట్టాలని, తన తల్లి సావిత్రి గతంలో సీజేఐకి ఇదే విషయంపై లేఖ రాశారని పేర్కొన్నాడు. కోడికత్తి కేసుపై గురువారం విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ జరిగింది. వాదనలు వినిపించేందుకు గడువు కావాలని సీఎం జగన్ తరఫు న్యాయవాది న్యాయమూర్తిని కోరారు. దీంతో తదుపరి విచారణను జులై 4కి వాయిదా వేశారు. అడ్వొకేట్ కమిషనర్‌ను నియమించి స్టేట్‌మెంట్ తీసుకోవాలని, కేసును మరింత లోతుగా విచారణ చేయాలని కోరుతూ సీఎం జగన్ ఎన్ఐఏ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లపై వాదనలు వినిపించారు. అయితే న్యాయమూర్తి బదిలీపై వెళ్లి.. నూతన న్యాయమూర్తి రావటంతో మరోసారి పూర్తి స్థాయి వాదనలు వినిపించాల్సిన అవసరం ఉంది.

## యానిమల్ హెల్త్ వెట్ ఆస్పత్రి ప్రారంభం

**శేరిలింగంపల్లి- విశాలభారతి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన యానిమల్ హెల్త్వెట్ క్లినిక్ హాస్పిటల్ ను ఎంపీ శ్రీ గడ్డం రంజిత్ రెడ్డిలతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీను పటేల్, మంత్రిప్రగడ సత్యనారాయణ, సత్తుర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



# శివసేన ఎంట్రీ.... బీజేపీకి గండి.

○ బోధన్‌లో భారీ నేడు సభ.

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో శివసేన పార్టీ నిర్వహించే భారీ సభకు బీజేపీ శ్రేణులు వెళ్లొద్దంటూ కమలనాథుల స్థానికంగా ఉన్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు బుజ్జగింపులు చేస్తున్నారు. శివసేన ఎంట్రీతో జిల్లాలో దారితప్పి బెడసికొట్టనున్న బీజేపీ వ్యూహాలు టిఆర్ఎస్ శివసేన పార్టీ నేతలు గుసగుసలాడు కుంటున్నారు. నిజామాబాద్‌లో అన్ని చోట్లా పోటీ చేస్తామని కాలుదువుతున్న శివసేన నేతలు, అంతిమంగా బీజేపీ ఓట్లు చీల్చి ప్రత్యేకలో పక్కా ప్లాన్ తో ఉన్నారు. చివరికి శివసేన బిజెపి పార్టీల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు ఎవరికి మేలు చేయనుంది అన్న విషయంలో నాయకులు సంశయంలో నెలకొన్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలో శివసేన బిజెపిల మధ్య పోటీ ఆసక్తికరంగా ఆసక్తికరంగా మారింది. జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీ నరసయ్య బీఆరెస్‌ను దెబ్బకొట్టడమే తమ వ్యూహమంటున్న జిల్లా అధ్యక్షుడు పేర్కొంటున్నాడు.

బీజేపీకి దెబ్బ దెబ్బ మీద దెబ్బ పడుతున్నదా..? మొన్నటి వరకు అధికార పార్టీకి మేమే ప్రత్యామ్నాయం అంటూ బీరాలు పోయిన బీజేపీకి.. కర్ణాటక షాక్‌నిచ్చింది. ఆ షాక్ నుంచే కోలుకోలేక, గ్రూపుల పంచాయ తీలతో సతమతమవు తున్న క్రమంలో కొత్తగా జిల్లాలో శివసేన ఎంట్రీ ఇస్తోంది. ఇది అంతో ఇంతో ఉన్నది బోధన్ పట్టణంలోనే. గతంలో కూడా పోటీ చేసి రెండు వేలకు పైగా ఓట్లు సాధించి ,అంతిమంగా షకీల్ గెలుపుకు దోహదం చేసింది. బీఆరెస్ మహారాష్ట్రలో విస్తరిస్తున్న క్రమంలో తెలంగాణలో దెబ్బకొడ దామనే ఆ పార్టీ అధిష్టానం ఉద్దేశ్యం...లక్ష్యం ఇక్కడ తిరగబడ నుందా... ? అవును ఇప్పుడు ఇదే చర్చ అంతటా జరుగుతోంది. శుక్రవారం బోధన్ పట్టణంలో భారీ సభకు శివసేన ప్లాన్ చేసింది. తెలంగాణలోనే ఇది ఈ ఎన్నికల సీజన్‌లో తొలి మీటింగు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఇక్కడి నుంచి ఈ సభ ద్వారా ఓ రకంగా ఎన్నికల శంఖారావంగా దీన్ని భావించేలా నిర్వహించాలని తలస్తున్నది. ఇది గ్రహించిన బీజేపీ శ్రేణులు ఈ సభ సక్సెస్ కాకుండా నిలువరించేందుకు నానా తంటాలు పడుతున్నారు. బీజేపీ శ్రేణులను ఈ మీటింగుకు వెళ్లొద్దని పెద్ద నేతలతో ఫోన్లు చేయిస్తు న్నారు. ఈ మీటింగుకు శివసేన రాష్ట్ర అధ్యక్షుడు శింకార్ శివాజీ రానున్నారు. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, కమిటీల ఏర్పాటు.. ఎన్నికల్లో పోటీ తదితర విషయాలపై భవిష్యత్ కార్యాచరణను ఈ వేదికగా ప్రకటించాలనుకుంటున్నారు. అన్ని ఏర్పాట్లు చేశామని, బీఆరెస్‌ను దెబ్బ కొట్టడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా అధ్యక్షుడు, బోధన్ వాస్తవ్యుడు పసులోటి గోపీ కిషన్ అన్నారు.అయితే ఇది అంతిమంగా బీజేపీకే గండి కొట్టే అవకాశాలున్నాయి. హిందుత్వం పేరుతో ఈ రెండు పార్టీలు ఎన్నికలకు పోతే బీజేపి పడే ఓట్లను శివసేన కొన్ని చీల్చనుంది. ఇది కాంగ్రెస్‌కో, బీఆరెస్‌కో మేలు జరగనుంది. కానీ గతంలో షకీల్ గెలుపులో శివసేనకు చీల్చిన ఓట్లు కీలకంగా పనిచేశాయని తెలుస్తోంది. దీంతో ఇది తమ కొంప ముంచేందుకే రంగంలోకి దిగతుందనే భావనలో, భయంలో, అయోమయంలో బీజేపీ శ్రేణులున్నాయి. అన్ని నియోజకవర్గాల్లో కూడా పోటీ చేస్తామని, కమిటీలు వేసుకుంటా మని చెప్పుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎలా గెలుపు తీరాలకు చేరాలా అని తంటాలు పడుతున్న బీజేపీకి ఇప్పుడు శివసేక కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది.అయితే బోధన్ లో గతంలో జరిగిన ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన గొడవ ఉద్రిక్తతకు దారితీయటం.. అరెస్టులు... ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. కాగా ఈ గొడవల్లో ప్రధానంగా బీజేపీకే మైలేజీ వచ్చింది కానీ.. అరెస్టుల పాలయ్యింది మాత్రం తామేనని శివసేన నేతలు భావిస్తున్నారు. కనీసం బీజేపీ నేతలు శివసేన నేతలను పట్టించుకోలేదని, అరెస్టుల పర్వంలో పరామర్శలకు కూడా నోచుకోలేదనే కోపంతో ఉన్నారు. ఇప్పుడు పార్టీ పాలసీలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేయాలని భావిస్తున్న క్రమంలో .. జిల్లాలో మాత్రం శివసేన ప్రత్యర్థి వర్గం బీఆరెస్ కాకుండా బీజేపీయో అనేలా నేతల ప్రవర్తన ఉన్నదనిపిస్తోంది. అర్వింద్ పై శివసేన నేతలు ఒంటికాలపై లేస్తున్నారు. తమను పట్టించుకోలేదన్న భావన ఒకటి కాగా... మా పార్టీతో ఏమవుతుంది లే .. అనే చులకన భావాన్ని ఆ నేతలు తట్టుకోలేకపోతున్నారు. దీంతో పైకి చెప్పే సిద్ధాంతం ఒకటైతే.. లోపల ఫైట్.. అంతిమ లక్ష్యాలు మరోలా ఉండనున్నాయి. అంతిమంగా ఈ దారితప్పిన సిద్ధాంత వ్యూహాలు బీఆరెస్ నెత్తినే పాలుపోసేలా ఉన్నాయనిపిస్తోంది.




# ఘనంగా పల్లె ప్రకృతి దినోత్సవం వేడుకలు

**మోతె - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు భాగంగామోతె మండలం పరిధిలోని రాఘవపురం గ్రామంలో ఘనంగా పల్లె పకృతి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి గుండాల గంగుల యాదవ్ మాట్లాడుతూ. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని అని అన్నారు. తొమ్మిదేళ్ల స్వరాష్ట్రంలో పల్లెలను అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని పేర్కొన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేళ్ల పాలనలో అద్భుతమైన ఎన్నో పథకాలు అభివృద్ధి పనులు చేసిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్,రాఘవాపురం ఎంపీటీసీ మద్ది మధుసూదన్ ,వార్డు మెంబర్లు,గ్రామ శాఖ ,పరిశుద్ధ కార్మికులు, ఆశా వర్కర్లు,ఆయా గ్రామ సర్పంచులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## చనుపల్లిలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

**అనంతగిరి - విశాలభారతి :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామపంచాయతీలో పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ జగదీష్, సర్పంచ్ కుమ్మరి గురవయ్య, పంచాయతీ కార్యదర్శి ఫరీద్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు , అంగన్వాడి టీచర్ , ఆశా కార్యకర్త, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్స్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.



## ఎంపీపీఎస్ (విలేజ్) గుండ్రాతిమడుగులో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**మహబూబాబాద్ - విశాలభారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం (విలేజ్) గుండ్రాతిమడుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని స్థానిక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు నూతనంగా చేరిన ఒకటవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అక్షరాలనుదిద్దించారు. ఉపాధ్యాయులచే విద్యార్థులకు నూతనంగా పలకలను పాఠశాల ఉపాధ్యాయులు కే.ఎల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి వీరభద్రం, భాస్కరాచారి, లక్ష్మణరావు, సిహెచ్ విజయ్ కుమార్, రంగనాయకి, సిఆర్పి ఉమారాణి, పాల్గొన్నారు.



## మిల్లెట్స్ టిఫిన్స్ సెంటర్ ప్రారంభం

**శేరిలింగంపల్లి- విశాలభారతి :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మిల్లెట్స్ రుచులు టిఫిన్ సెంటర్ ను కార్పొరేటర్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మడి శ్రీనివాస్, పితాని శ్రీనివాస్ , దుర్గారావు, రఘునాథ్, పితాని లక్ష్మీ ,లక్ష్మీ, అనిల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## అక్రమంగా గోవులను తరలిస్తున్న డిసిఎం బోల్తా

**చిట్యాల - విశాలభారతి :** పోలీసులు అధికారులు ఎన్ని కఠిన చర్యలు ఆంక్షలు విధించిన ఏదో ఒకచోట నుండి అక్రమంగా గోవులను కోడెదూడలను కబేలాలకు తరలిస్తూనే ఉన్నారు

చిట్యాల జాతీయ రహదారి 65 పై గోవులను, కోడెదూడలను కబేళాలకు అక్రమంగా తరలిస్తున్న TS 07 UK 2925 నంబర్ గల డీసీఎం హైదరాబాద్ వైపు వెళ్తూ చిట్యాల మండలం వెలిమినేడు శివారులో బోల్తా పడింది. వాహనం బోల్తా కొట్టడంతో అందులో ఉన్న గోవులు కోడెదూడలు చెల్లాచెదరయ్యాయి.స్థానికులు, వాహనదారులు కుప్పలుగా పడి ఉన్న గోవులను త్వర త్వరగా బయటికి తీసి రక్షించారు. చాలా వరకు గోవులు పారిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు పశు వైద్యాధికారులను పిలిపించి గాయపడ్డ గోవులకు వైద్యం చేయించారు. అక్కడ పడి ఉన్న గోవుల్లో 1 చనిపోగా మిగతా 19 గోవులను చందూరులోని గోషాలకు తరలించారు. దాదాపు డీసీఎం లో చిన్న పెద్ద గోవులు అన్నీ కలిపి 50 వరకు ఉన్నాయి. సుమారు 30 గోవులు పారిపోయాయి. డీసీఎం బోల్తా పడగానే డ్రైవరు పరారయ్యాడు. ఇంకొక వ్యక్తికి గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## వేసవి సెలవులు పొడిగించాలి

**అనంతగిరి -విశాలభారతి :** రాష్ట్రంలో వేసవి తీవ్రత వడగాలులు అధికంగా ఉన్నందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాఠశాలలకు పది రోజులు వేసవి సెలవులను ప్రకటించవలసిందిగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థుల, ఉపాధ్యాయుల సంక్షేమం దృష్ట్యా పాఠశాలలకు వాతావరణం చల్లబడే వరకు సెలవులు పొడిగించాలని లేదా పక్క రాష్ట్రం వలె ఒంటి పూట బడులైన నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ పోస్టును మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలు ,పిఆర్సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని, నూతన పిఆర్సికై కమిటీ వేసి ఇంటీరియర్ రిలీఫ్ ప్రకటించాలని, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లను, బదిలీలను చేపట్టాలని, సిపిఎస్ ను రద్దుచేసి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వమే అని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా పల్లపు బుద్ధుని జన్మదిన వేడుకలు

**చిట్యాల - విశాలభారతి :** భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలని ఘనంగా నిర్వహించారు. చిట్యాల పట్టణంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ అర్చకులు పూలదండతో శాలువాతో సన్మానించి కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ పల్లపు బుద్ధుని శాలువాతో పూలమాలతో సన్మానించి కేక్ కటింగ్ చేశారు. చిట్యాల కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద బిజెపి చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ మరియు చిట్యాల మండల రూరల్ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహా గౌడ్ ల ఆధ్వర్యంలో పల్లపు బుద్ధుని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. పుట్టినరోజు సందర్భంగా పల్లపు బుద్ధుడు చిట్యాల ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, పీకే వెంకన్న, పాకాల దినేష్ ఇమ్మడి విజయ్, రావుల వెంకన్న, లింగస్వామి, ఆగు సైదులు, నరేష్, సందీప్, ఆరిఫ్, ఎల్లయ్య, రమేష్, నాగరాజు, శివ, నరసింహ తదితరులు పాల్గొన్నారు



## ఇవిఎం నోడల్ అధికారి కి స్వాగతం తెలిపిన యస్.పి

**సూర్యాపేట - విశాలభారతి :** సూర్యాపేట జిల్లాలో ఈవీఎం ల తనిఖీ సందర్భంగా ఈవీఎం నోడల్ అధికారిగా జిల్లాకు వచ్చిన కర్ణాటక జాయింట్ సిఇఒ వి.రాఘవేంద్ర కి పోలీసు గెస్ట్ హౌస్ నందు జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఐపిఎస్ పుష్పగుచ్చం తో స్వాగతం తెలిపారు.





## ఘనంగా పల్లె ప్రకృతి దినోత్సవం వేడుకలు

**నూతనకల్ - విశాలభారతి**

తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు భాగంగానూతనకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామంలో ఘనంగా పల్లె పకృతి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని అని అన్నారు. తొమ్మిదేళ్ల స్వరాష్ట్రంలో పల్లెలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవడానికి పల్లె ప్రకృతి వనం ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వివిధ గ్రామాల సర్పంచులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో , వివిధ గ్రామాల ఎంపీటీసీ ,వార్డు మెంబర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు,పరిశుద్ధ కార్మికులు, ఆశా వర్కర్లు,ఆయా గ్రామ సర్పంచులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన సర్పంచ్ మహేందర్ రెడ్డి

**రామన్నపేట విశాలభారతి** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన దొమ్మాటి నారాయణ, చిన్నోజు అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి వారి పార్థివ దేహాలకి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ఒక్కొక్కరికి 5వేల రూ ల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. అలాగే చెన్నోజు అంజమ్మ కుటుంబానికి బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి ఒక క్వింటాలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినికేసీ గోపాల్ రెడ్డి,కర్రె రమేష్, పిట్ట మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జూన్ 17,18 తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర క్లాసులు

**చర్ల - విశాలభారతి :** జూన్ 17 ,18 తేదీలలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్ యు ఈఈయు) రాష్ట్ర శిక్షణ తరగతులు భద్రాచలం పట్టణంలో నిర్వహిస్తున్నామని యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బొల్లి వెంకటరాజు ,సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి తెలిపారు. రాష్ట్ర క్లాసుల నిర్వహణ కోసం యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం భద్రాచలంలో జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లి వెంకటరాజు ,కె బ్రహ్మచారి మాట్లాడారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల హక్కుల కోసం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు .కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన నూతన విద్యుత్ చట్టాన్ని అమల్లోకి రాకుండా పోరాటాల ద్వారా తాత్కాలికంగా అడ్డుకోగలిగామని పేర్కొన్నారు. మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని విద్యుత్ సంస్థలన్నింటినీ అమ్మేస్తుందని విమర్శించారు. నూతన విద్యుత్ చట్టం వల్ల గృహ వినియోగదారులకు, ఎస్సీ, ఎస్టీ పేదలకు ,చిరు వ్యాపారస్తులకు, వృత్తిదారులకు చిన్న తరహా పరిశ్రమలకు ,వ్యవసాయ రంగానికి ప్రస్తుతం ఇస్తున్న రాయితీలు మొత్తం రద్దు చేయబడతాయని పేర్కొన్నారు .దేశ ఆర్థిక ప్రగతికి, పారిశ్రామిక ప్రగతికి ఇరుసు లాంటి విద్యుత్ రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ద్వారా మొత్తం దేశ వ్యవస్థని విధ్వంసం చేయటానికి బిజెపి కుట్రలు చేస్తుందని సిఐటియు పేర్కొన్నది. ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు జాతీయ సంపదను దోచి పెట్టాలనే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఫి) ఆధ్వర్యంలో విద్యుత్తు రంగంలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మిక సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు .ప్రజల మద్దతు తోటి కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటం ప్రైవేటీకరణ విధానాలను నిలువరించడం కోసం దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక పోరాటాల వల్ల ఇటీవలనే విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ చేసిందని ఏకపక్షంగా చేసిన ఈ వేతన ఒప్పందం వల్ల ఆర్టిజెన్లు, జూనియర్ లైన్ మెన్లు ,అన్ మాన్ వర్కర్లు ,పీస్ రేట్ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని వారికి సరైన రీతిలో వేతనాలు పెరగలేదని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించలేదని పేర్కొన్నారు. జేఏసీలో ఉన్న అన్ని సంఘాల ఆమోదం లేకుండా ప్రభుత్వం, సీఎం డి ఏకపక్షంగా ఒప్పందాన్ని ప్రకటించడం కార్మిక చట్టాలకు వ్యతిరేకమని సిఐటియు పేర్కొన్నది. అందుకే ఏకపక్షంగా జరిగిన ఒప్పందంపై 1947 ఐడి ఆక్ట్ ప్రకారం (ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్) జాయింట్ లేబర్ కమిషనర్ ముందు ఫిర్యాదు చేయడం జరిగిందని సిఐటియు నేతలు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలోని ఉద్యోగులు కార్మికులకు నష్టదాయకమైన విధానాలను అమలు చేస్తున్నారని వాటికి వ్యతిరేకంగా బలమైన సమరశీల పోరాటాలు నిర్వహణకు సిఐటియు కృషి చేస్తుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా,, లేబర్ కోడుల రద్దు కోసం ,నూతన విద్యుత్ చట్టం రద్దు కోసం, పోరాటాలు చేయాలని ఆ పోరాటాల నిర్వహణ కోసం ఈ కార్యకర్తలకు, నాయకులకు అవసరమైన తర్ఫీదును ఇచ్చేందుకు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జూన్ 17 18 తేదీలలో భద్రాచలంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ప్రభుత్వ విధానాలు విద్యుత్ రంగంపై ప్రభావం ,విద్యుత్ రంగం పోరాటలచరిత్ర, విద్యుత్ రంగంలో వస్తున్న పోరాటాలు సిఐటియు పాత్ర ,మతోన్మాద రాజకీయ విధానాలు కార్మిక వర్గ ఐక్యతకు పొంచి ఉన్న ప్రమాదం తదితర అంశాల మీద సిఐటియు రాష్ట్ర నాయకులు యూ ఈ ఈ యు నాయకులు కార్యకర్తలకు తర్ఫీదు ఇస్తారని యు ఈ ఈ యు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బొల్లి వెంకటరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి తెలిపారు ఈ సమావేశంలో యు ఈ ఈ యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సురేష్‌బాబు, నాయకులు జగన్, రాజయ్య ,లీలావతి ,పుణ్యవతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 'మున్సిపాలిటీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం'

**విశాల భారతి, ఇబ్రహీంపట్నం:** ఆదిభట్ల మున్సిపాలిటీని అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చైర్ పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్‌గౌడ్ తెలిపారు. 7వ, 14వ వార్డుల పరిధిలో రూ.54లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్, సీసీ రోడ్డు పనులకు ఆర్థిక ప్రవీణ్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీలో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రాధాన్య క్రమంలో యూజీడీ, సీసీ రోడ్లు, తాగునీటి పైప్‌లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త యాదగిరి గౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, నర్సగళ్ల జంగయ్య, సురేష్, రమేష్, రాముగౌడ్, వసంత, పరమేష్, గణేష్, కేశవులు, దండిగ రాజు, పప్రవీణ్, కోల శ్రీనివాసస్,, నర్సింహ పాల్గొన్నారు.



## కడవెండి గ్రామంలో
# తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం

**దేవరుప్పుల - విశాలభారతి :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది వేడుకలలో భాగంగా 'పల్లె ప్రగతి దినోత్సవం' సందర్భంగా 'రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు' దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో 'తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం' కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి,జాతీయ జెండాను ఆవిష్కరించి,అనంతరం ర్యాలీగా వెళ్లి 'మన ఊరుమన బడి' పాఠశాలను ప్రారంభించి,అక్కడ ఏర్పాటు చేసిన సభలో పారిశుద్ధ్య కార్మికులకు కొత్త బట్టలు,అప్రాన్,బూట్లు ఇచ్చి సత్కరించారు.

అనంతరం పాఠశాల అవరణలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పల్లె ప్రగతి కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.కడవెండి రుణం తీర్చుకోవడానికి ఈ పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నానని..కడవెండికి చరిత్ర ఉందని..

మంచి చెడులను ఎంచి చూసే చైతన్యం ఈ గ్రామ ప్రజల్లో ఉందని అన్నారు.మీ దయవల్ల గెలిచానని..

సీఎం కెసిఆర్ గారి దయ వల్ల మంత్రిని అయ్యాని..మనకు ఏమి వచ్చిందని కాదు మన గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి ఏమి వచ్చిందనేది ముఖ్యమని తెలిపారు.తెలంగాణ రాక ముందు ఎట్లా ఉండే.? తెలంగాణ వచ్చాక ఎట్లా ఉంది.? గమనించాలని..

గతంలో ఇక్కడి నుంచి మంత్రి అయిన పొన్నాల లక్ష్మయ్య పట్టించుకోలేదని 40 ఏళ్ళు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ వల్ల ఏమీ కాలేదని పేర్కొన్నారు.

నేను మంత్రి అయ్యాక ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని..తెలంగాణలో భూముల విలువలు పెంచిన ఘనత సీఎం కెసిఆర్ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చేందుకు సీఎం కెసిఆర్ గారు కంకణం కట్టుకున్నారని అన్నారు .అందులో భాగంగానే పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించామని..గ్రామాల అభివృద్ధియే దేశాభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుందని భావించి,పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఊరూరా చేపట్టి గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛతే లక్ష్యంగా దశలవారీగా పల్లె ప్రగతి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని..పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాలు పేరుకుపోయిన చెత్తా చెదారం, మురుగు కాల్వలను శుభ్రపరచడం, పరిసరాలను పరిశుభ్రత, ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీ, డంపింగ్‌యార్డుల్లో పిచ్చి మొక్కలు తొలగింపు, వైకుంఠధామాల నిర్మాణం, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలతో నేడు పల్లెలు పరిశుభ్రతతో కనిపిస్తున్నవని..



పల్లె ప్రగతి కార్యక్రమం కింద మొత్తం 13 కోట్ల 5 వందల 28 కోట్లను ఖర్చు చేసి గ్రామాలను అభివృద్ధి చేశామని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని గ్రామాలు ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా ప్రకటించబడిన ఒకే ఒక మన రాష్ట్రం తెలంగాణ అని..సమగ్ర గ్రామీణ అభివృద్ధికై నూతన పంచాయతీ రాజ్ చట్టం అమలు చేస్తున్నామని..18 వందల 51 ఆవాస/తండా పంచాయతీల తో కలిపి 4 వేల 3 వందల 83 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కెసిఆర్ గారికే దక్కుతుందని..5 వేల 4 వందల 41 నూతన గ్రామ పంచాయతీ భవనాలు 1 వెయ్యి 88 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేసి నిర్మించుకొని ప్రారంభించుకుంటున్నామని ప్రతి గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శిని నియమించిన మొదటి రాష్ట్రం మనదేఅని..ప్రతి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్, ట్యాంకరు, ట్రాలీ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీ, పల్లె ప్రకృతివనము, ఏవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణప్రతి గ్రామపంచాయతీలో వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని దేశంలో ఎక్కడా లేనివిధంగా 14 వేల 4 వందల 56 గ్రామాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని చెప్పారు.ప్రతి ఇంటికి నల్లా ద్వారా శుద్ధిచేసిన మంచి నీటిని సరఫరా చేస్తున్న దేశంలోనే ప్రథమ రాష్ట్రం తెలంగాణఅని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయి,ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం,తహశీల్దార్ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,సర్పంచ్ బెల్లినా రెడ్డి,ఎంపిటిసి కవిత,ఎంపీడీఓ సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,జిల్లా అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా పల్లె ప్రగతి కార్యక్రమం

**పాలకుర్తి - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమం పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తొలుతగా జెండా ఆవిష్కరణ చేశారు, తదుపరి గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సత్కరించారు, ఏఎన్ఎం మంజుల స్రవంతి సేవలను గుర్తించి సన్మానించారు, అనంతరం ఆడపడుచులతో డీజే పాటలతో బతుకమ్మలతో డప్పు చప్పుల మధ్య అంగరంగ వైభవంగా రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగిస్తూ డీజే పాటలకు ఆడపడుచులు సర్పంచ్ ప్రజాప్రతినిధులు స్టెప్పులేస్తూ నృత్యాలు చేస్తూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ వైభవంగా జరుపుకున్నారుఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం,కమ్మగాని పుష్పలీల,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కడుగుల కరుణాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ, యూత్ అధ్యక్షులు గజ్జి సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, కారోబార్ సమ్మయ్య, డ్వాక్రా మహిళా సంఘాలు ఆడపడుచులు గ్రామపంచాయతీ సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శ్రీ వర్ధంతి

**పాలకుర్తి - విశాలభారతి :** మానవ సమాజంలో దోపిడీ అసమానతలు లేని సమాజం కోసం శ్రీ శ్రీ అహర్నిశలు కృషి చేశారని, ఆ దిశగా సాహిత్యాన్ని సృష్టించారని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శ్రీశ్రీ 40 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కవి రచయిత మామిండ్ల రమేష్ రాజా, సామాజిక కార్యకర్త గుమ్మడి రాజు సాంబయ్య మాట్లాడుతూ. శ్రీశ్రీ మార్క్సిస్టు సిద్ధాంతానికి కట్టుబడి శాస్త్రీయమైన సాహిత్యాన్ని సృష్టించారని, మరో ప్రపంచం సాహిత్యంతో మానవ సమాజాన్ని ప్రభావితం చేశారని కొనియాడారు. అరుణ తార శ్రీశ్రీ భౌతికంగా దూరమై 40 ఏళ్లు గడిచినప్పటికీ ఆయన సృష్టించిన సాహిత్యం విశ్వ వ్యాప్తం పరివ్యాప్తం చెందుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఐప్వా కార్యదర్శి రజిత, పోతన సాహిత్య కళావేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్, ప్రజా సంఘాల నాయకుడు సోమ అశోక్, మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, ఆర్ వై ఏ నాయకుడు దుస్సా శివ ప్రసాద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

**విశాలభారతి - పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో గురువారం రోజున పల్లె ప్రగతి కార్యక్రమాన్ని దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచి సాంబ మణెమ్మ శంకరయ్య నిర్వహించారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ భాను ప్రసాద్ ద్వారా ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ కు ఆహ్వానం పంపారు. దశాబ్ది ఉత్సవ కార్యక్రమానికి టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు రాకపోవడంతో గ్రామంలో ఉపాధి హామీ కూలీలను దశాబ్ది ఉత్సవ కార్యక్రమానికి రావాలని, రాకపోతే మాస్టర్ పడదని బెదిరించి తీసుకెళ్లారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొలనూరులో హాస్పిటల్ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి ఈజీఎస్ ద్వారా కోటి 54 లక్షలు రూపాయలు వచ్చాయని, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కొలనూరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 25 లక్షల రూపాయలు మంజూరు చేశారని,నన్ను గ్రామంలో జరిగే ఏ మీటింగులకు పిలువ లేదని, పల్లె ప్రగతి కార్యక్రమానికి ఎందుకు పిలిచారని ప్రశ్నించినందుకు, నాపై మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు బండారి ఐలయ్య యాదవ్, సర్పంచి మణమ్మ శంకరయ్య కార్యక్రమంలో అవమానపరిచారని కొలనూరు ఎంపిటిసి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

## బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆడం విజయ్ కుమార్.

**తార్నాక,విశాల భారతి:** బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఆడం విజయకుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు బిజెపి స్టేట్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఆడం విజయ కుమార్ ను నియమించారు.ఈ సందర్భంగా లాలాపేట మున్నూరు కాపు సంఘం అభినందనలు తెలిపింది. దిన దినంగా మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించింది.



## ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణ ఏది.

**దేవరకొండ - విశాలభారతి :** ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నా పాఠశాలలు,కళాశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (AISS) వ్యవస్థాపక అధ్యక్షులు రామవత్ సేవ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్మిషన్ల కోసం పాఠశాల ఉపాధ్యాయులను సేల్స్ మెన్ లాగా గ్రామాలలో ఇంటింటా ప్రచారంగా మార్చి వారి ద్వారా అడ్మిషన్ చేయించుకుని లాభపడుతున్నారని వారు తెలిపారు. ప్రైవేట్ కాలేజ్ లలో ఎలాంటి ఫీజులు లేవంటూ ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్లపై విద్యను అందిస్తామని చేర్పించుకొని మెటీరియల్,ల్యాబ్ ,ప్రాక్టికల్ ఎగ్జామ్ లు , రికార్డులు అని చెప్తూ తల్లితండ్రుల వద్ద ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో కనీస వసతులు కూడా లేవని విద్యార్హతలు లేని ఉపాధ్యాయుల చేత విద్యాబోధన,ఫిట్నెస్ లేని బస్సులను నడపడం, పేద విద్యార్థులను ఫీజులకు దోపిడి గురికాకుండా ప్రభుత్వం వీటిపై తక్షణమే చర్యలు తీసుకోనీ న్యాయం చేయాలని తెలిపారు.



## మంత్రిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

**బాల్కొండ - విశాలభారతి :** మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిపై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి చేసిన విమర్శలు తగవు అని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దోనకంటి నర్సయ్య అన్నారు.పట్టణ కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్,కౌన్సిలర్ సతీష్, కన్నె సురేందర్ తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అక్రమ ఇసుక రవాణా జరగడం లేదు అని ఒకవేళ జరిగితే బాజప్త పట్టుకొని అధికారులకు అప్పగించవచ్చు అని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం దృశ్య ప్రజలు తమ అవసరాల నిమిత్తం ప్రభుత్వానికి చల్లన్లు కట్టి తీసుకుంటున్నారు అని తెలిపారు.మంత్రి కుటుంబీకుల పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని అన్నారు.పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టణంలో దాదాపు వంద కోట్ల అభివృద్ధి పనులు జరగుతున్నయని ఇది చూసి ఓర్వలేక మంత్రి పై అసత్యపు ఆరోపణలు చేస్తూ ఏదో పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు.ఇంకోసారి మంత్రి పై అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలే గల్లీలో తిరుగనియ్యారు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి కి హితవు పలికారు. గతంలో మీ కుటుంబీకులు ఈ ప్రాంతంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని ఇంత అభివృద్ధి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.కన్నె సురేందర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వానికి డిడి కట్టి ఇసుక తీసుకుంటున్నారని దీనికి మంత్రి పై నిందలు వెయ్యడం సరికాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొదిరే నర్సయ్య,అంజం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణి



**విశాలభారతి - భద్రాచలం:** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ పరిధిలోని గుండాల పినపల్లి హైస్కూల్లో నాలుగవ విడత జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా గుండాల ఎంపీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ప్రయోజకుడు అవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందిస్తున్నటువంటి ఒక గొప్ప పథకము అని చెప్పి తెలియజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ద్వారా, బుక్స్ బ్యాగు బూట్లు, టై, బెల్టు, బట్టలు, గ్లాసు, వంటి వాటిని అందించిందని చెప్పి తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే 43 లక్షలకు పైగా ఉన్నటువంటి విద్యార్థులకు 1000 కోట్ల రూపాయల విలువైన కిట్లను విద్యార్థులకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించడం జరిగిందని చెప్పి తెలిపారు. అంతేకాకుండా గత ఏడాది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఫ్రీ లోడెడ్ బై జ్యూస్ కంటెంట్తో ట్యాబులు పంపిణీ చేయడం జరిగిందని చెప్పి తెలిపారు. అంతేకాకుండా ప్రపంచంలోనే తొలిసారిగా ప్రభుత్వ తరగతి గదులను డిజిటలైజేషన్ చేసిన ఆంధ్రప్రదేశ్ అని చెప్పడం జరిగింది. మొదటి దశ నాడు నేడులో పూర్తయిన 15,750 స్కూళ్లలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ పూర్తి, మరియు రెండవ దశలో 22వేల స్కూల్స్ లో, జూలై నాటికి ఏర్పాటు, మరియు మిగిలిన స్కూల్స్ ను మూడవ దశలో డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్, గుండి సీతాలక్ష్మి, సచివాలయ కన్వీనర్ ఎర్రగోళ్ల నరసింహారావు, హెడ్మాస్టర్ రాజుగారు, స్కూల్ కమిటీ చైర్మన్ అండ్ వైస్ చైర్మన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అండ్ వైస్ చైర్మన్, మరియు స్కూల్ టీచర్స్, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం

**చిట్యాల విశాలభారతి** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా పల్లె ప్రగతి దినోత్సవాలని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాచిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సర్పంచ్ రత్నం పుష్ప నర్సింహా గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం పారిశ్యుద్ద కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దుబ్బ పద్మ కుమార, పాలకవర్గ సభ్యులు గోపగాని నర్సింహా, బొడిగె బాలరాజు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే మోసిన గారు కో ఆప్షన్ బస్సు బిక్షం, ఎస్ ఎం సి చైర్మన్ బత్తులనర్సింహా, నాయకులు మారగొని శివ శంకర్, నమ్ముల విజయ్ కుమార్,బొడిగె సైదులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాండ్ల ఝాన్సిరెడ్డి'కి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల - విశాలభారతి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన 'స్వయం భూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి' దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు మొట్టమొదటి సారిగా జనగామ జిల్లా నుండి పాలకుర్తికి భారీ కాన్వయ్ తో బయలుదేరిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 'హనుమాండ్ల ఝాన్సిరెడ్డి' కి దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో 'దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్' అధ్వర్యంలో టపాసులు కాల్చి శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె ప్రగతి ఉత్సవాలు

**మహబూబాబాద్ - విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ప్రజల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించుకున్న పల్లె ప్రగతి దినోత్సవాన్ని మొదట జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభించుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశానుసారం డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రెడ్యానాయక్ గారి




కృషితో రాష్ట్రం ఏర్పడకముందు ఏర్పడిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు వెలకట్టలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమదేవి, స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య, ఆశా వర్కర్ చిన్ని, అంగన్వాడీ టీచర్లు రాధబాయి, లక్ష్మీబాయి, మల్టీపర్పస్ వర్కర్లు పప్పీ, వీరన్న , తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ క్యాంపస్ సమస్యలు పరిష్కరించాలి

**కామారెడ్డి - విశాలభారతి :** తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ బిక్నూర్ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్గంప గోవర్ధన్ గారికి భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్,జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల బుల్లెట్ మాట్లాడుతూ సౌత్ క్యాంపస్ సమస్యలకు నిలయంగా మారిందన్నారు. సౌత్ క్యాంపస్ కు వెళ్లే దారిలో యూనివర్సిటీలో లైటింగ్ లేకపోవడం వల్ల జంతువులు,పాములు తదితరు రావడం వల్ల విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.గత 2 వారాల నుంచి యూనివర్సిటీ సమస్యల వల్ల విద్యార్థులకు సరైన ఆహారాన్ని అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. పేరుకు యూనివర్సిటీ గాని కనీసం యూనివర్సిటీకి ఉండవలసిన సౌకర్యాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక్కొక్క భవనంలో రెండేసి కోర్సులు నడిపిస్తున్నారు. హిస్టరీ, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ డిపార్ట్మెంట్లకు తరగతి రూములేకపోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లైబ్రరీలో ఫ్యాన్స్ లేకపోవడం కొత్త పుస్తకాలు అందుబాటులోకి తీసుకురాకపోవడం వాళ్ళ కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధం కాలేకపోతున్నారు. యూనివర్సిటీ వీసీ,ఈసీ నిర్ణయాల వల్ల విద్యార్థులు బలైతున్నారు. వారి సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక విద్యార్థులు పస్తులు ఉండి అటు చదవలేక ఇటు ఇంటికి వెళ్లలేక మానసిక ఒత్తిడి గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సౌత్ క్యాంపస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నూతన భవనాలను నిర్మించి విద్యార్థులకు అందుబాటులో తేవాలన్నారు.క్యాంటీన్ సౌకర్యం, హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. పరిష్కారం చేయని యెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్,బుల్లెట్, కోశాధికారి రాజు,నాయకులు భాను, మనోజ్ రమణ పాల్గొన్నారు.



## పాశంవారి గూడెంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



**విశాల భారతి - నల్గొండ :** తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు గుర్రంపోడు మండలం పాశంవారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అనంతరం పల్లే ప్రగతి ర్యాలీలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పల్లెప్రగతి దినోత్సవం. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె ప్రగతి'తో గ్రామాల్లోని అనేక సమస్యలు పరిష్కారమయ్యాయి. అతి తక్కువ వ్యవధిలోనే 'పల్లె ప్రగతి' అద్భుత ఫలితాలను సాధించడానికి ముఖ్య కారణం సీఎం కేసీఆర్ గారు అని ఆయన అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి నవత ని సన్మానించారు. వాడు సభ్యులు ధార ఈధమ్మ.. పాశం కృష్ణారెడ్డి. పాశం మాధవరెడ్డి. పాశం యాదగిరి రెడ్డి. పాశం వెంకట్ రెడ్డి. అంజయ్య. గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ప్రతి పల్లె ప్రగతికి ఆదర్శం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రుద్రారంలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం
- సిద్ది గణపతి దేవాలయం ఆవరణలో హరిత హారం
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**పటాన్ చెరు-విశాలభారతి** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను నిజం చేస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పల్లె ప్రగతిలో ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 14వ రోజు పటాన్చెరువు మండలం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ది గణపతి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో ప్రతి గ్రామం సమస్యలకు నిలయంగా ఉండేదని అన్నారు. చిత్తడి రోడ్లు, పొంగిన మురికి కాలువలు, కూలిన ఇల్లు, చెత్తా చెదారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారిని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల పురోభివృద్ధికి ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కీలక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించడం మూలంగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభించడంతో పాటు అంటువ్యాధులను పూర్తిస్థాయిలో తగ్గించడం జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 40 గ్రామ పంచాయతీలకు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో ట్రాక్టర్లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, డిఆర్ డిఏ పిడి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీలు రాజు, హరిప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# తెలంగాణ పల్లెలు ప్రగతి దీపాలు

- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ గ్రామంలో పండగల పల్లె ప్రగతి దినోత్సవం..
- ఆకట్టుకున్న కోలాటాలు, బోనాలు, కళాకారుల నృత్యాలు
- గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం, ప్రశంస పత్రాలు



**పటాన్ చెరు-విశాలభారతి**తెలంగాణ పల్లెలు ప్రగతి దీపాలని చిట్కుల్ సర్పంచ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చిట్కుల్ గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా, పండగ వాతావరణంలో నిర్వహించారు. డప్పులతో కళాకారుల నృత్యాలు, బోనాలు, కోలాటాలు అందరినీ కట్టుకున్నాయి. అనంతరం గ్రామ పంచాయతీ అవరణలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామ రావుతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఉత్తమ గ్రామnపంచాయతీ సిబ్బందికి శాలువాతో సత్కరించి, ప్రశంస పత్రాలు, శానిటేషన్ కిట్లు అందజేశారు. సర్పంచ్ నీలం మధు కళాకారులతో కలిసి కోలాటం ఆడి అందరిని ఉత్సాపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణం, సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రిని స్ఫూర్తిగా తీసుకొని చిట్కులు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. గ్రామంలో శివుని గుట్ట అభివృద్ధితో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడి పచ్చని చెట్లతో గ్రామం కళకళలాడుతుందన్నారు. మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల సూచనల మేరకు గ్రామాన్ని అభివృద్ధి బాటలో తీసుకు వెళ్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు, సంగారెడ్డి డిపిఓ సురేష్ మోహన్, డిఎల్ పీఓ సతీష్ రెడ్డి, ఎంపిడిఓ బాన్సిలాల్, ఎంపిఓ హరిశంకర్ గౌడ్, ఏఈపిఆర్ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ, వెంకటేశ్, భుజాంగం, మురళీ, రాజ్ కుమార్, ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు సీ హెచ్ వెంకటేష్, వి. నారాయణ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఐకెపి మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

## 150 అడుగుల రహదారి విస్తరణకు రూ.4 కోట్ల78 మంజూరు

**- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పండురంగా రెడ్డి**



**పటాన్ చెరు-విశాలభారతి** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్మ నుండి అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టనున్న 150 అడుగుల రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ పనుల కోసం హెచ్ఎండిఏ ఇటీవల 4 కోట్ల 77 లక్షల 93 వేల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా 33 కెవి, 11 కెవి లైన్ల విద్యుత్ స్తంభాలను షిఫ్టింగ్ చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అయ్యే ఖర్చును హెచ్ఎండిఏ అధికారులు సంబంధిత విద్యుత్ విభాగానికి చెల్లించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. నిధుల మంజూరుకు సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రహదారి విస్తరణ పనులు సైతం త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నవ్యా రోడ్డు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన బీటీ రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. త్వరలోనే రోడ్డును ప్రారంభించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రధాన లింకు రోడ్ల పనులు శరవేగంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.



# దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

**పటాన్ చెరు- విశాలభారతి :** మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శాంతయ్య, బీడీఎల్ సిఐ వినాయక్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో బీ.ఆప్తోమెట్రీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ అడ్మిషన్లు

**పటాన్‌చెరు-విశాలభారతి** హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ సైన్స్ లో 202324 విద్యా సంవత్సరానికి గాను బీ.ఆప్తోమెట్రీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నట్టు గురువారం వెల్లడించారు. ఎల్.వీ.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీ.ఆప్తోమెట్రీ కోర్సు, టీసీఎస్ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ అండ్ కాగ్నిటివ్ సిస్టమ్స్ కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, స్టాటస్టిక్స్; తో పాటు బీఎస్సీ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ (అనెలిటికల్ / ఆర్గానిక్), ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, డేటా సైన్స్ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలియజేశారు. కనీస అర్హతా పరీక్ష (10+2)ను 60 శాతం మార్కుల సగటుతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు గీతం ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు. ఇతర వివరాల కోసం 08455221 395 / 342 లను సంప్రదించాలని లేదా hydgss.gitam.eduను సందర్శించాలని సూచించారు.




## మార్గదర్శికి మరో భారీ షాక్ రూ. 242 కోట్ల ఆస్తుల జప్తు

**విశాలభారతి, ఏపీ:** మార్గదర్శి అక్రమాల కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మరోసారి మార్గదర్శి చిట్స్‌కి చెందిన ఆస్తుల్ని భారీగా అటాచ్ చేసింది ఏపీ సీఐడీ. ఈసారి ఏకంగా రూ. 242 కోట్ల ఆస్తులు(చరాస్తులు) జప్తు చేసినట్లు తెలుస్తోంది. మార్గదర్శి అక్రమాల కేసులో ఇప్పటికే దర్యాప్తును ముమ్మరంగా కొనసాగిస్తున్న ఏపీ సీఐడీ ఆ కంపెనీ అధినేత, ఎండీ అయిన రామోజీరావు, శైలజాకిరణ్‌లను పలు మార్లు విచారించిన సంగతి తెలిసిందే. మార్గదర్శి చిట్‌ఫండ్స్ చందాదా రులు, డిపాజిట్‌దారుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలోనూ ఇలాంటి కీలక నిర్ణయం తీసుకుంది. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు చెందిన రూ.793.50 కోట్ల విలువైన చరాస్తులను జప్తు చేసేందుకు సీఐడీని అనుమతించింది. వాటిలో మార్గదర్శి చిట్‌ఫండ్స్ నగదు, బ్యాంకు ఖాతాల్లో సొమ్ము, నిబంధనలకు విరుద్ధంగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టిన పెట్టుబడులున్నాయి. తాజాగా మరో రూ.242 కోట్లు జప్తు చేస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర చిట్‌ఫండ్స్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ మార్గదర్శి చిట్‌ఫండ్స్ దశాబ్దాలుగా ఆర్థిక అక్రమాలను పాల్పడుతున్నట్లు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ తనిఖీల్లో వెల్లడైంది. చందాదారుల సొమ్మును నిబంధనలకు మార్గదర్శి తమ అనుబంధ సంస్థలు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులుగా మళ్లించినట్లు కీలక ఆధారాలు సేకరించింది. చిట్‌ఫండ్స్ రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు ఏ-1గా చెరుకూరి రామోజీరావు, ఏ-2గా చెరుకూరి శైలజ కిరణ్‌ల తోపాటు బ్రాంచి మేనేజర్లపై (ఫోర్‌మెన్) సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం విదితమే. కేంద్ర చిట్‌ఫండ్ చట్టాన్ని అనుసరిస్తున్నట్లు ఆధారాలు చూపితే కొత్త చిట్టీలకు అనుమతిస్తామని స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ సూచించినా మార్గదర్శి అందుకు నిరాకరించింది.

# మా స్థలాలు మాకిప్పించండి

**హైదరాబాద్ - విశాలభారతి :** గత పాతికేళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నాం. 17 ఏళ్ల క్రితం రాష్ట్ర స్థాయిలో పనిచేస్తున్న 11 వందల మంది జర్నలిస్టుల మంతా కలిసి సొసైటీ గా ఏర్పడితే అప్పటి ప్రభుత్వం నిజాంపేట, పేట్ బషీరాబాద్ లలో 70 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఒక్కో జర్నలిస్టు అప్పు చేసి, పుస్తెలతాడు తాకట్టు పెట్టి 2 లక్షల చొప్పున అప్పటి మార్కెట్ ధర ప్రకారం సుమారు రూ.12 కోట్లను ప్రభుత్వానికి చెల్లించాం. ఈ స్థలాన్ని జర్నలిస్టులకు స్వాధీనం చేయాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి 9 నెలలు దాటినా ఈ ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఎన్నిసార్లు ప్రభుత్వ పెద్దలను కలిసి విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికే మా సొసైటీలోని దాదాపు 60 మంది జర్నలిస్టులు తనువు చాలించారు. మీరైనా మా స్థలాలను మాకు ఇప్పించండి''అంటూ జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌజింగ్ సొసైటీ జర్నలిస్టులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ కు మొరపెట్టుకున్నారు. ఆ మేరకు సొసైటీ సభ్యులు అశోక్ రెడ్డి, బోడపాటి శ్రీనివాసరావు, లక్ష్మణ్ తదితరులు బండి సంజయ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. తాము ఏళ్ల తరబడి పనిచేస్తున్నా సొంత ఇల్లు లేక కిరాయి కట్టలేక ఇబ్బంది పడుతున్నామని, అనేక జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్థలాలు ఇప్పించాలని, అవసరమైన న్యాయ సహాయం చేయాలని కోరారు. జర్నలిస్టుల బాధలను సానుకూలంగా విన్న బండి సంజయ్ కుమార్ పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు.



# దశాబ్ది ఉత్సవాల పల్లెప్రగతి

**విశాల భారతి/అడ్డగూడూరు:**మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పల్లెప్రగతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు వారు మాట్లాడుతూ సబ్బండవర్గాలు తెలంగాణ కోసం కొట్లాడారు అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. బతుకమ్మ, బోనాలు, తో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డం గిరిబాబు,ఎంపిటిసి చిగుళ్ల ఉపేంద్ర రమేష్ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోదావరి అంజిరెడ్డికి ఘన సన్మానం

**పటాన్ చెరు- విశాలభారతి** బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నూతనంగా నియమితులైన గోదావరి అంజిరెడ్డికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు పూల మాలలు వేసి, ష్ ఘనంగా సన్మానించారు. రామచంద్రాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో ఆమెను పూల మాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోదావరి మాట్లాడుతూ పదవులు ముఖ్యం కాదని ప్రజా సేవ ముఖ్యమని చెప్పారు. బీజేపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో పటాన్ చెరు గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సరస్వతి, పటాన్ చెరు నియోజకవర్గ కన్వీనర్ కొలుకూరు రాజశేఖర్ రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, జన్నారం మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, పటాన్చెరువు మండల్ అధ్యక్షులు వీరేష్, పటాన్చెరువు పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ దాస్, రామచంద్రపురం పట్టణ ప్రధాన కార్యదర్శి పద్మ, మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, బసవమ్మ సంతోషి, బిజెపి నాయకులు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, బిఎంఎస్ శ్రీనివాస్, రజిని, శరత్, మల్లేష్, వెంకటేష్, కృష్ణారెడ్డి, సాయి కృష్ణ భూపాల్ రెడ్డి రాజు బలరాం, లక్ష్మణ్ గౌడ్, రాములు యాదవ్, ఓబిసి మోచా పట్టణ అధ్యక్షులు యాదగిరి, కొమరయ్య, సాయి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఒకే కుటుంబంలో ఆరుగురి ప్రాణాలు తీసిన షార్ట్‌సర్క్యూట్

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** ఉత్తరప్రదేశ్‌లోని కుశినగర్ జిల్లాలో ఘోర విషాదం జరిగింది. నిద్రిస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి తల్లితోపాటు ఐదుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. పిల్లలంతా పదేళ్ల లోపువారే కావడం స్థానికంగా అందరినీ కలచి వేసింది. ఈ ఘటన బుధవారం రాత్రి జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఉర్ధా ప్రాంతంలో సంగీత (38) తన పిల్లలతో కలిసి ఇంట్లో నిద్రించగా.. ఆమె భర్త, అత్తమామలు ఇంటిబయట నిద్రించారు. అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగి గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. క్షణాల్లోనే ఇళ్లంతా మంటలు వ్యాపించాయి. కుటుంబ సభ్యుల అరుపులు విన్న భర్త, అత్తమామలు స్థానికులతో కలిసి వారిని కాపాడే ప్రయత్నం చేసారు. కానీ మంటల తీవ్రత అధికంగా ఉండటంతో లోపలికి వెళ్లలేకపోయారు. సమచారం అందుకొని అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసి లోపల ఉన్న వారిని బయటకి తీసుకొచ్చారు. అయితే, అప్పటికే వారు మృతి చెందారు. మృతులను సంగీత, బాబు(1), గీత(2), రీత(3), లక్ష్మిణ(9), అంకిత్(10)గా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.రూ.24 లక్షల ఆర్థికసాయాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి యోగిఈ ఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. విషాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితకుటుంబాన్ని అన్నిరకాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున మొత్తం రూ.24 లక్షల ఆర్థికసాయాన్ని అందజేయనున్నట్లు ప్రకటించారు.

## 'తేజస్విని కుటుంబానికి అండగా ఉంటాం'

**విశాల బారతి, తుర్కయంజాల్:**ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లి బ్రెజిల్ దేశస్థుడి చేతిలో హత్యకు గురైన తేజస్విని కుటుంబానికి అండగా ఉంటామని బీజేపీ నేత, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలో కొంతం తేజస్విని నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను బూర నర్సయ్యగౌడ్, బీజేపీ నేతలు పరామర్శించారు. తేజస్విని హత్యకు గురికావడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. తేజస్విని భౌతికకాయం వీలైనంత త్వరగా భారత్‌కు వచ్చేలా సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు కొక్కు యాదగిరి, మాడుగుల బాలకృష్ణ గౌడ్, సంరెడ్డి బాల్‌రెడ్డి, మేడిపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# తొలి దశ మలిదశ తెలంగాణ అమరవీరుల వివరాలు ప్రభుత్వం ప్రకటించాలె.

**ముషీరాబాద్,విశాల భారతి:** తొలి దశ మలిదశ తెలంగాణ అమరవీరులందరి వివరాలను ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్లో ఉద్యమకారుల వేదిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమంలో అమరులైన అందరికీ ప్రభుత్వం వెంటనే 5 ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా.. అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై... కెసిఆర్ కేటీఆర్ లేకపోయినా తెలంగాణ ఉద్యమం ఉండేదని తెలంగాణ నినాదం లేకపోతే కేటీఆర్ ఉండేవారు కాదన్నారు. ఆత్మహత్యలతో సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వ విధానాల కారణంగా జనాలు తాగుడుకు బానిసలయ్యారని దీనితో మహిళలపై అగత్యాలు పెరుగుతున్నాయన్నారు.ఉద్యమకారుడు ప్రఫూల్ రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రతో పాటు స్వరాష్ట్రంలో జరుగుతున్న ఆకృత్యాలపై ఈనెల 24న ఉద్యమకారుల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఉద్యమకారులు డి శంకర్,నిర్మల,దేశ్ పాండే,అరుణ, చంద్రుడు యాదవ్, పి సుధాకర్ ముదిరాజ్, మధన్వంత, నీల వెంకటేష్,అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఐలు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**విశాలభారతి - భద్రాచలం :** భువనగిరిలో జూన్ 17, 18 తేదీల్లో జరగనున్న ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) తృతీయ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు యం వి ప్రసాద రావు న్యాయవాదులను కోరారు. ఈ మేరకు యూనియన్ బాధ్యులు గురువారం ది స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ టు గవర్నమెంట్ మరియు సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ (మొబైల్ కోర్టు), భద్రాచలం కోర్టులో కరపత్రాలు పంచిపెడుతూ ప్రచారం నిర్వహించారు. న్యాయవాదులు సమస్యల పరిష్కారం, వృత్తి నైపుణ్యం పెంపుదలతో పాటు సమాజం ప్రగతిశీల నిర్మాణం, పౌర హక్కుల రక్షణ లక్ష్యాలతో ఏర్పడిన ఐలు సంస్థ నిరంతరం పోరాడుతూనే ఉందని పేర్కొన్నారు. ఈ నేప థ్యంలో భువనగిరిలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.